*కల్చర్ కీ రివల్యూషన్ కీ మధ్య సైక్రియాటిస్టులు తీర్చలేని ట్విస్టులు చాలా వున్నాయ్! పోతే బహుమతులిస్తే పుచ్చుగోడానికి పెదవారంత తేలికగా లొంగరు-ఆ లొంగని కారణమేదో యీ కథని లొంగదీయలేక పట్టి కొట్టింది.*

సైకియాట్రిస్టు డాక్టర్ నాగమణికి ఈ దేశంలోనూ, విదేశాలోనూ ఎన్నో డిగ్రీలు యిచ్చారు. కాని యెందరు మెంటల్ పేషెంట్స్‌ని యెన్నిగంటలు ట్రీట్ చేసినా తరగని చిరునవ్వుని ఆవిడ కెవరిచ్చారో తెలీదు. అందుకే ఆవిడ తన పదేళ్ళ ప్రాక్టీసులో ఒక మూడంతస్తులమేడ కట్టించారు. ప్రాక్టీస్‌లేని ఆవిడ డాక్టర్‌భర్త వాసే అని పిలిచినా, నా భాగ్యజ్యోతి అని పిలిచినా ఒకే రకంగా నవ్వుతారు ఆవిడ.

అయితేనేం శివకుమార్ గత గంటనించీ చెప్పుకుంటున్న బాధలని వినేసరికి ఆవిడకీ తలనొప్పి వచ్చింది. రోగ నిదానం కోసం అతను వ్రాసి టైప్ చేయించి తెచ్చిన "రోగాత్మ కథ"ని మరోసారి పరిశీలించి "హుఁ! పెళ్ళయ్యాకనే మీ మనస్థిమితం తగ్గసాగిందన్నారు. మీకు మీ భార్యంటే ఇష్టమేనన్నారు. కాని పెళ్ళి జరిగిన తర్వాత ఏటేటా మీకు జీవితం మీద విరక్తి పెరిగిందన్నారు."

అని స్వగతంలా చదివి, కొద్ది క్షణాలు ఊరుకుని.


"ప్రతీ సమస్యకీ కారణాలు గతంలో వుంటాయి. మీ చిన్నతనం గురించి ఏం గుర్తొచ్చినా నోట్ చేస్తుండండి. వాటిలో వుండచ్చు మీ సమస్యకి క్లూ. అందాకా ఈ మందులే వాడుతూండండి. మళ్ళీ...." అని తన ఎంగేజ్‌మెంట్స్ చూసుకుని "టూ వీక్స్ తర్వాత ఇదే రోజున ఇదే టైంకి రావాలి మీరు. గుడ్ ఈవెనింగ్" అని నవ్వారు డాక్టర్ నాగమణి.

"గుడీవెనింగ్ మేడమ్ డాక్టర్" అని నీరసంగా కుర్చీలోంచి లేచి వీధిలోకి నడిచాడు శివకుమార్. అతని నిరుత్సాహం లాగానే యిళ్ళచాటునా, చెట్ల మాటునా సంజెనీడలు అలుముకుంటున్నాయి. అతనికాళ్ళు రోడ్ రోలర్ల చెప్పులు ధరించినట్లు బరువుగా నడుస్తున్నాయి. ఊరికి కొంచెం దూరంగా వున్న ఆ ఖరీదైన యిళ్ళతోటలమీంచి వస్తున్న చల్లగాలి అతనికి చల్లగా తగలడంలేదు. ఆ వేళకి ముందే సినీ స్టూడియోకి వచ్చేసిన యెక్స్‌ట్రా నటిలా చంద్రుడు వెలవెలబోతున్నాడు. అటూఇటూ పోతున్న చిన్నకార్ల హారన్లు మానసికరోగి పిచ్చినవ్వులా చెవుల్ని అదరగొడుతున్నాయి. వీధి కుళాయివద్ద ఏనాడూ తగ్గని గలాటాలా అతని బాధలు మనస్సులో అరవసాగాయి. ఖరీదైన ఇళ్ళమధ్య వీధిలో.

నడుస్తున్నాడు శివకుమార్ నాయకుడు లేని ప్రజాపోరాటంలా. కళ్ళ ముందున్నవి అతనికి కనపడటంలేదు. కనిపిస్తున్నవి కళ్ళ వెనకవున్న జ్ఞాపకాలు, కాళ్ళు లేని కథలూ— నిన్న రాత్రి ఇంట్లో గోడల్లోంచి పందికొక్కులు దొలిచి కుప్ప వేసిన మట్టి, రాళ్ళు లాగా, బరువుగా వ్యర్థంగా. తన చిన్నతనం ఆటలూ అల్లరీ-స్కూల్లో తెరలు లేని స్టేజ్ మీద వేసిన నాటికలు.... కాలేజీ-సరదాలతో బాటు లెక్చర్లు. అమ్మాయిల జడలమీదకు విసిరిన ఈలల అస్త్రాలు హమ్మయ్య-ఉద్యోగం. ఈరోజుల్లో-పెళ్ళి అందాలబొమ్మలాంటి లలిత. మార్క్సిజం మనదీ ఒక బతుకేనా సమాజ్‌కో బదల్ డాలో- లేకపోతే మనిషికి సుఖంలేదు.... మొగుడూ పెళ్ళాల మధ్య జరిగేది వర్గపోరాటమే- అది పోవాలంటే వ్యవస్థ మారాలి. పదండిముందుకు-అవాంతె గర్దే-ఎడారిలా మన కడ్డంకి-జ్ఞాపకాలు-జలగల్లా రక్తాన్ని పీల్చేస్తూ కళ్ళల్లో- నలకల్లా వర్తమానాన్ని కమ్మేస్తూ ధబ్ ...............


కాళ్ళు ఆగిపోయి. గుండెకూడా ఆగినట్లై తూలి పడబోయి తమాయించుకున్నాడు శివకుమార్. కుడికాలి నరాలు జివ్వుమన్నాయి ఎలక్ట్రిక్ షాక్ తిన్నట్లు. అంత అందమైన తిన్నని రోడ్డులోంచి అంత కంకర్రాయి ఎలా పొడుచుకొచ్చిందో. అతని ప్రాణం జివ్వుమంది. కాలు గిలగిల్లాడిపోయింది. కంకర్రాయి కొట్టిన ఎదురు దెబ్బకి వేలి గోరు వగిలి నెత్తురు చిమ్ముతోంది.

బాధ. ఆపాదమస్తకం బాధ. కాలినుంచి తలదాకా, తలనుంచి కాలిదాకా. తీయని బాధ కాదు. పదడుగులు నడిచి రోడ్ల కూడలిలో వున్న కల్‌వర్ట్‌మీద కూచున్నాడు శివకుమార్. చేతి వేళ్ళతో కాలి వేళ్ళని ఓదార్చసాగాడు. కళ్ళలో నీళ్ళు



# కల్చరల్ రివల్యూషన్

ఓల్గా



## గాథావళి :

### [illegible]

చలంగారు బందరు (మచిలీపట్నం)లో వున్నప్పుడు సుబ్రహ్మణ్య దేవర అనే ఫిడేలు విద్వాంసులు స్నేహితులుగా వుండేవారు. దేవర బీదవాడు గంపెడు పిల్లలు. ఎప్పుడూ తప్పతాగేవారు. సంపాదన దృష్టిలేదు. కాని, ఫిడేలు వాయిద్యంలో మహా నిపుణులు. గొప్ప ఆర్టిస్టు, ఆయన క్రమంగా చలం గారికి సంగీత గురువుగా మారారు.



ఒక రోజున దేవరకు బందరులో ఒక గొప్పవారింట్లో అనుకోకండా ప్రోగ్రాం దొరికింది. అది కేవలం ఆడవాళ్ళకు మాత్రమే. అందులోనూ వాళ్ళంతా గోషా స్త్రీలు. వచ్చిన అతిథులు, ఆడియన్సు అందరూ ఆడవాళ్ళే. ఆ ఇంటి వారమ్మాయి సమర్త సందర్భంలో ఏర్పాటైన ప్రోగ్రాం అది.

దేవర ఆ ప్రోగ్రాంకి వెడుతున్నారు. దారిలో, ఓ చిన్న టీ దుకాణంలో చలంగారు టీ తాగుతూ ఆయన్ని చూసి, "ఎక్కడికి వెడుతున్నారు?" అని అడిగారు.

దేవర ప్రోగ్రాం సంగతంతా చెప్పారు. చలంగారికి ఆయనతోపాటు వెళ్లాలనిపించింది. కేవలం ఆయన మృదుమధుర స్వరాల్ని వినడానికి. కాని. అది ఆడవాళ్ళకే పరిమితమన్న సంగతి ఇద్దరికీ తట్టలేదు. అప్పటికే చలం కీర్తి దేశమంతా వ్యాపించింది.

చలంగారు తాగుతున్న టీ గ్లాసును కోటుజేబులో పెట్టుకుని, దేవరవెంట బయలుదేరారు, గోషాస్త్రీల మధ్యకి, శిష్యరూపంలో.

హాల్లోకి వెళ్ళారు. దేవర పక్కన కూర్చుని తాళంవేస్తూ, మధ్య మధ్య బెదురు బెదురుగా ఆడియన్స్‌ని చూస్తున్నారు. ఏ క్షణాన ఏం గొడవ వొచ్చి పడుతుందోనని- తనకోసం కాదు. ముఖ్యం, మిత్రుడు, గురువు- సుబ్రహ్మణ్య దేవరగారి ప్రోగ్రాం చెడిపోతుందని.

ఆ ఆడియన్స్‌లో చిన్నమ్మాయిగారు, పెద్దమ్మాయిగారు అనే ఇద్దరు అక్క- చెల్లెళ్ళున్నారు. వాళ్ళు ఆ కాలానికి అనేకమంది పెద్దవాళ్ళకు పరిచయస్తులు. వాళ్ళు చాలా కాలంగా చలానికీ పరిచయస్తులు కావడంవల్ల, వాళ్ళు చలాన్ని గుర్తుపట్టి "చలం! చలం!!" అని గుసగుసలాడారు.

"చలం" అనే మాట ఆ నోటా, ఆ నోటా హాలంతా పాకింది. పెద్ద అలజడి రేగింది. "చలం! చలం!!" అనడం, తొంగిచూడ్డం. చివరికి ఎట్లానో సభ ముగిసింది; సక్రమంగా.

—చి. కృష్ణారావు

చ్చాయి. కాని చేతులు చాలక వాటిని పట్టించుకోలేదు.

తన బ్రతుకెందుకిలాఅయింది? అర్నెల్లనించి తనో మెంటల్ పేషెంటు, తన రోగానికి ఏదో నోరు తిరగని పేరు పెట్టారు డాక్టర్ నాగమణి. ఆ పేరు ఆవిడ చెప్తుంటే రష్యన్ అమ్మాయి సంస్కృత శ్లోకం చదువుతున్నట్లు ఏమీ అర్థం కాకపోయినా అందంగా, తమాషాగా వినిపించింది తనకి. జెండాలు మోస్తున్న వాళ్ళని ఎండనించి కాపాడలేనట్టే, రోగాల పేర్లూ రోగులకి శాంతినీయలేవు. హోటల్లో మెనూ కార్డు చదివితే ఆకలితీరనట్టే తనకి రోగం కుదర్లేదు దాని పేరు తెలిసినా. ఇది తన పదకొండో విజిట్ డాక్టర్ నాగమణి ఆస్పత్రికి. ప్రతిసారీ ఫీజు ఏభై రూపాయలు. మందుల ఖర్చు వేరే. ఏడాదిక్రితం యెలావుందో అలాగేవుంది తన స్థితి. ఎప్పుడో ఏదో తెలీని భయం. రోజంతా తలనొప్పి మూడు నిద్రమాత్రలు వేసుకుంటే తెల్లారేముందు చిన్న కలతనిద్ర.

వేలిబాధ చాలావరకూ తగ్గినా, రోడ్డు వేపు చూస్తూ అలానే కూర్చున్నాడు శివకుమార్.

ఒక స్త్రీ వస్తోంది. ఎవరింటోనో పని మనిషి. గర్భిణీలా నడుస్తోంది. రెండు చేతుల్లో యిద్దరు అయిదేళ్ళ పిల్లల సైజున్న రెండు సంచుల్ని మోస్తూ, రొప్పుతూ అతని కళ్ళముందు నడుస్తూ ఓ సారి ఆగి, వెనక్కి తిరిగి, కేకేసింది.

"సిమ్మాచెలం, రాయే, రాచ్చసినంజా" అని కేకపెట్టి మళ్ళీ నడక సాగించింది. ఆమె అరచిన దిక్కుగా చూశాడు శివకుమార్.

దూరాన ఓ పెద్ద ఎర్రని చుక్కలా అయిదేళ్ళ పాప సింహాచలం వస్తూ కనిపించింది. ఆ పిల్లచేతిలో దాదాపు తనంతే వున్న బరువైన సంచీవుంది. ఆ సంచీని సగం కావిలించుకున్నట్లు మోసూతెస్తోంది. సింహాచలం, పార్కులో పరుగులు తీసే చిన్న పిల్లల్లాంటి సెలయేళ్ళ నీళ్ళ ధారాన్ని అంతనీ పోగేసుకుని తాపీగా, ఠీవిగా ప్రవహించే ధవళేశ్వరం గోదావరిలా నెమ్మది ఆ తనంత సంచీని మోసుకొస్తోంది సింహాచలం అయిదేళ్ళ శక్తి.

నెమ్మదిగా దగ్గరవుతున్న ఆ చిన్నారిని అలా చూస్తూ వుండిపోయాడు శివకుమార్.

గుప్పున వీధి దీపాలు వెలిగాయి. మెర్క్యురీ దీపాల వెలుగులో సింహాచలం ఎర్ర గౌను (ఓ భుజం మీద జారిపోయినది) రాయల్ పర్పుల్ రంగు పులుముకుంది. ఆమె చింపిరిజుట్టు చుట్టూ బుద్ధుడి తేజస్సులా వెలుగు మెరుస్తోంది. మెత్తని ఆ వెలుగులో "పీనాసి వెధవేకాని భక్తితో ఏడుస్తున్నాడుకదా" అని ఓ లక్షాధికారికి వరాలిస్తున్న లక్ష్మీదేవి ముఖంలావుంది ఆ పిల్ల బుడతముఖం.

సంచీ అసలు బరువుకి వడ్డీ చేరినట్లు యింకా బరువైందేమో, దాన్ని నేలమీద వుంచి ఓ సారి నిలబడిపోయింది సింహాచలం. ఆమె ముఖంలో దైన్యంలేదు. రాళ్ళుకొట్టే కూలీ చేతిలో ఓ సారి గాలిలో ఆగిన సుత్తిలా కాస్త కూడా మెత్తపడకుండా ఠీవిగా వుంది ఆ ముఖం. ఒక్క రోజులో ముప్పై ఆరు ఎన్నికల సభల్లో మాట్లాడి, ముప్పైఏడో సభ ముందు

నిలుచున్న ప్రియదర్శిని ముఖంలా వుంది ఆ పిల్ల ముఖం. బెంగాలీలున్న ప్రతి చోటా దసరా పూజల్లో వెలిసి, ఓ పక్కన మహిషాసురుణ్ని చంపుతూనే వాడితో సహా అందరిమీదా కరుణామృతాన్ని కురి పించే చండీమాత ముఖంలా వుంది సింహాచలం ముద్దు ముఖం.

ఓసారి ఇళ్ళనీ, చెట్లనీ, ఎన్నేళ్ళొచ్చినా ఎదగని లాంతరు స్తంభాలనీ, శివకుమార్‌నీ కలయజూసి మళ్ళీ సంచీని ఎత్తుకుని నడవసాగింది అంతర్జాతీయ బాలకూలీ సింహాచలం. మళ్ళీ దూరాన్నుంచి "సిమ్మాళ చెలమో, మాయదారి గుంటా. బేగిరాయే, సందలడి పోతాదీ" అనే తల్లి కూత వినిపించి వేగం పెంచింది ఆ చిట్టి తల్లి.


అలా సింహాచలాన్ని కన్నార్పకుండా కొన్ని నిమిషాలపాటు చూసిన శివకుమార్‌కి "కాంపోజ్" మాత్ర వేసుకున్న భ్రాంతి కలిగింది. చిన్న మగతలో ఆందోళన కొంచెం తగ్గినట్లైంది. ఆ పిల్ల కనుమరుగయ్యాక కాని అతను లేచి ఇంటి ముఖం పట్టలేకపోయాడు.

*       *       *

సైకోథెరపీ ఏళ్ళ తరబడి సాగుతుంది సాధారణంగా. అందుకే తరువాత చాలా సార్లు సైకియాట్రిస్ట్ దర్శనానికి వెళ్తుంటేనో, వస్తుంటేనో సింహాచలం శివకుమార్‌కి కనపడేది. ఆ పిల్ల ఎప్పుడూ ఉత్తి చేతుల్తో కనపళ్ళేదు. చేతుల్లో వరాలూ, అభయ హస్తాలూ, శూలాలూ, గదలూ, పద్మాలూ, చక్రాలు ధరించే దేవతల్లాగానే రెండు పెద్ద స్టీల్ కేరియర్లు మోస్తూనో, నెత్తిమీద పళ్ళ తట్టతో తల్లి వెనకాలో బుల్లి కాళ్ళతో పరుగులాంటి నడకతోనో, తమ్ముడు కాబోలు ఓ చిన్న వాణ్ని ఎత్తుకునో, ఏదో బరువు మోస్తూ తప్ప కనపడని ఆ పేదపిల్లని చూస్తుంటే శివకుమార్‌కి ఏనాడూ అనుభవించని ప్రశాంతత కలిగేది. అతని పాత జ్ఞాపకాలని చీపురుతో ఊడ్చేసినట్లు ఊడ్చేసి నెమ్మదిగా అతని మనస్సులో పీఠం వేసుకున్నాయి సింహాచలం లీలలు.

రోజూ సాయంత్రం ఆఫీస్ నించి వచ్చి బట్టలు మార్చుకుని పిచ్చిగా ఎదురుగా చూస్తూ కూర్చునే శివకుమార్‌కి యెప్పుడూ యింట్లో చీమలా శ్రమపడుతూ పనులు చేస్తుండే తన భార్యనిచూస్తే గత నాలుగేళ్ళుగా కలిగేభావం కసి. పెళ్ళి చూపుల్లో యెంతో సెక్సీగా కనపడిన లలిత పెళ్ళయిన మరుక్షణం మరోలా కనపడింది అతనికి. చెలం చెప్పిన శృంగారం, రొమాన్స్‌లేని గాజుబొమ్మలా అనిపించడం యెక్కువైంది రోజురోజుకీ. అందుకే అతనికి పెళ్లామంటే కసి.

ఇప్పుడు ఆ కసి తగ్గసాగింది అతని మనస్సులో. మునువయితే పెళ్ళాన్ని ఇంట్లో పనులు చేస్తుండగా చూస్తే గుండెల్లో బాణం తగిలినట్లు బాధకలిగేది. ఇప్పుడు ఇంట్రెస్ట్ కలుగుతోంది. ఎందుకో తెలీని ఓ ఊరట మొదలైంది. సింహాచలం పోలికలు లలిత ముఖంలో కనబడసాగాయి శివకుమార్‌కి. అలా నాలుగైదు నెలలు గడిచాక ఓ రోజున వర్షంలో తడుస్తూ




దీపావళి శుభాకాంక్షలతో

## విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్

### నవలలు—కథా సంకలనాలు

*మహీధర రామమోహనరావు*

| | |
|---|---|
| కొల్లాయి గట్టితేనేమి? | రు. 12-00 |
| రథ చక్రాలు | రు. 12-00 |
| ఈ దారి ఎక్కడికి? | రు. 12-00 |
| ఓనమాలు | రు. 8-00 |

*దాశరథి రంగాచార్య*

| | |
|---|---|
| మోదుగుపూలు | రు. 9-00 |
| మాయ జలతారు | రు. 8-00 |
| నల్లనాగు (కథలు) | రు. 3-50 |

*ఉప్పల లక్ష్మణరావు*

| | |
|---|---|
| అతడు—ఆమె 1,2 భాగాలు | రు. 12-00 |
| అతడు—ఆమె 3వ భాగం | రు. 7-50 |

*పెద్దిభొట్ల సుబ్బరామయ్య*

| | |
|---|---|
| ముక్తి | రు. 4-50 |
| పంజరం | రు. 4-50 |
| నీళ్ళు (కథలు) | రు. 3-00 |

*వట్టికోట ఆళ్వారుస్వామి*

| | |
|---|---|
| ప్రజల మనిషి | రు. 6-00 |
| గంగు | రు. 10-00 |

*నిడమర్తి సత్యనారాయణమూర్తి*

| | |
|---|---|
| సుశీల | రు. 9-00 |

*బొల్లిముంత శివరామకృష్ణ*

| | |
|---|---|
| మృత్యుంజయులు | రు. 4-50 |

*నవీన్*

| | |
|---|---|
| లైఫ్ ఇన్ ఎ కాలేజ్ | రు. 9-00 |

—: పోస్టేజి అదనం :—

## విశాలాంధ్ర బుక్ హౌస్

విజయవాడ, హైదరాబాద్, గుంటూరు, విశాఖపట్నం, వరంగల్, తిరుపతి, అనంతపురం.

## ఇడ్లీలమ్మే విడ్

చలంగారు తెనాలిలో వుండే రోజుల్లో వారికి ఒక వితంతు వంటామె వుండేది. ఆమె వంటలో చాలా నిపుణురాలు. ఆమె చేసే వంట రుచిగా వుండటం



వల్లనో, మరొకరు దొరక్కపోవడం వల్లనో ఆమె చాలా కాలం చలంగారింట్లో వంట చేసింది.

తెనాలిలో ఆమెకో ఇల్లు వుండేది. ఆమె రోజూ తెల్లారగట్టే లేచి, ఇడ్లీలు వేసి కొంతమంది కాతాదార్లకు అమ్మి, ఆ తర్వాత చలంగారింటికి వెళ్ళేది వంట చేయడానికి. ఆ కాతాదార్లు ఆమె దగ్గర తప్ప మరెక్కడా ఇడ్లీ కొనుక్కుని తినేవారు కాదు. ఆమె కోసం ఎదురు చూసేవారు.

ఆ రోజుల్లో చలంగారికి ఒక కారు వుండేది. ఏ కారణం చేతనైనా వంటామె రాకపోతే, చలంగారు కారులో వెళ్ళేవారు; ఆమెను తీసుకు రావడానికి. ఆమెతో పాటు ఇడ్లీ, పచ్చడిగిన్నెలు కారులో పెట్టుకుని ఆమె కాతాదార్ల ఇళ్ళకు వెళ్ళేవారు. ఆమె ఇడ్లీఇచ్చి వొచ్చేవరకు ఆయన ఆమె గిన్నెల్ని కాపలాకాస్తూ వుండేవారు. ఆమె ముసుగు సవరించుకుంటూ, ముసిముసి నవ్వులు నవ్వుకుంటూ వూరంతా తిరిగేది.

చలంగారు అప్పటికే సంఘంనుంచి వెలిపడ్డారు కాని, ఆయన చేసే చాలా పనులు ప్రజల్ని విభ్రాంతుల్ని చేసేవి.

—బి. కృష్ణారావు

డాక్టర్ వద్దనుంచి యింటికొచ్చిన శివకుమార్ జానాబెత్తెడు పెరట్లో వర్షంలో తడుస్తూనే ఏవో మొక్కల్ని పాతుతున్న పెళ్ళాన్ని చూసేసరికి గుండెలనిండా ప్రేమ వర్షించి యెన్నేళ్ళనించో పేరుకున్న కసి పూర్తిగా కరిగిపోయింది. వరద నీటి బరువుని మోస్తున్న ఆనకట్టలా నిశ్చలంగా వర్షంలో తడుస్తున్న ఆమెని అమాంతంగా చేతుల్లో కెత్తుకుని యింట్లోకి తీసుకెళ్ళాడు అతను. తన భర్త. న్యూరోసిస్ పూర్తి పిచ్చిలోకి మారిందేమోననే లలిత అతని మాటల్ని అతని పెదవుల్ని పెదవుల దగ్గరే అణిచేశాయి. "నా దేవతా, నా ఇంటి జ్యోతీ, ప్రేమ రాక్షసీ. భాగ్య దేవతా" అంటూ అతను ఆమె ముఖం మీది నీళ్ళ తడిని తన ముద్దుల వేడితో తుడిచేశాడు.

"న్యూరోసిస్‌లో ఇంత అందం, ప్రేమ ఉన్నాయా స్వామీ?" లలిత ఒగరుస్తూ అడిగింది కొద్ది నిమిషాల తర్వాత.

"ఊఁ. ఆడవాళ్ళలాగే ముందునుంచి కొందరు బాగుంటే, వెనకనుంచి కొందరు బాగున్నట్లు. నా న్యూరోసిస్ వెళ్ళిపోతున్నప్పుడు బాగుంది; కొందరికి వస్తున్నప్పుడు బాగుంటుందేమో" అని నవ్వాడు శివకుమార్.

* * *

వాళ్ళ రోజులు మారాయి. ఒక్కోప్పుడు నడిరాత్రి నిద్రలో "సింహాచలం" అంటూ కలవరిస్తూ తనని కౌగలించుకునే భర్తని చూసి ముద్దుగా నవ్వుకునేది లలిత.

శివకుమార్ సైకియాట్రిస్ట్‌ని చూడటం మానేశాడు కాని సింహాచలం కోసం అటు వెళ్ళడం మానలేదు. ఆ పిల్ల కొన్నేసి సార్లు అసలు కనపడేదే కాదు. కారునీ కారులో జనాన్నీ మోస్తూ కూడా బానెట్ పరదాలో దాగిన ఇంజన్‌లా.

రెండేళ్ళు అసలు కనపడనేలేదు. ఈలోగా ఆఫీసులో తన పనిలా ఆఫీసు పని చేసుకుపోడం అలవాటైంది శివకుమార్‌కి. అలాగే యెత్తినకలం దించకుండా, వంచినతల యెత్తకుండా పనిచేసే కొందరు తోటి వుద్యోగుల్ని చూసినప్పుడు అతనికి యే మాటల్లోనూ వర్ణించలేని శాంతి కలిగేది. ఇంటికొచ్చాక చీర తొడలవరకూ యెగకట్టి యెప్పుడూ యేదోపని చేస్తూండే లలితని చూస్తే అతనికి పరవశమే. వద్దన్నా ఆమెకు సాయం చేస్తుండేవాడు.

తనకి తెలీకుండానే (అతనేపాపమూ ఎరుగడు!) చాలా ప్రొమోషన్లు వచ్చి పదేళ్ళలో ఆఫీసరై పోయాడు శివకుమార్. అతనికి డ్రైవర్‌తో సహా ఓ కారు కూడా ఇచ్చింది అతని యాజమాన్యం.

ఓ సాయంత్రం కారులో ఇంటికొస్తూ దారిలో పూరి గుడిసెల మధ్య చిరుగు చాపంత పందిట్లో పెళ్ళి హడావుడిని చూసి కారాపమన్నాడు శివకుమార్. సింహాచలం పెళ్ళేమోననే ఆశతో అతని గుండె ఓ గెంతు వేసింది. పెళ్ళివారు సినిమా పాటల రికార్డులు వేస్తున్నారు. పిట్ట కొంచెం కూత ఘనం అన్నట్లుగా ఆ బుల్లి పందిట్లోంచి మైక్‌సెట్ ద్వారా వచ్చే ఆ పాటల కోలాహలం ఊరంతనీ అదరగొడ్తోంది.

"ఎవరి పెళ్ళో తెలుసా?" డ్రైవర్ని అడిగాడు శివకుమార్.

"మన కంపెనీలో ప్యూన్ బలభద్రుడి పెళ్ళండి మాకందరికీ శుభలేఖలు ఇచ్చాడు"

"పెళ్ళికూతురు పేరు?"

"భూలక్ష్మి."

ఓ క్షణం నిరాశపడి వెంటనే తేరుకున్నాడు శివకుమార్. సీట్లోనే పక్కనున్న ఫారిన్ రేడియో పైకి తీసి "పెళ్ళివాళ్ళకి ప్రెజెంట్ చేసిరా. పెళ్ళి కూతురుకి అని చెప్పు." అని డ్రైవర్ చేతిలో పెట్టాడు దానిని. డ్రైవర్‌కి ఇది వింతగా ఉంది. మౌనంగా రేడియోని తీసుకుని వెళ్ళి, ఆ పాకలమధ్య మాయమయ్యాడు.

మైకులో పాటలు ఆగి పెళ్ళి చదివింపులు మొదలయ్యాయి. "వీరగంగన్నగారు తమ మేనకోడలు సౌభాగ్యవతి భూలక్ష్మికి వివాహ శుభ సందర్భంగా యిచ్చిన బహుమానం అయిదు రూపాయలు. అప్పల నరసమ్మగారు రెండు రూపాయలు సింహాద్రిగారు మూడున్నర...." అయిదు నిమిషాలు గడిచాక అవీ ఆగిపోయి ఆలిండియా రేడియో తెలుగు వార్తలలాంటి గజిబిజి ధ్వనులు మైక్‌లోంచి రాసాగాయి. మర్రో పది నిమిషాల్లో రేడియోని తిరిగి తెచ్చాడు డ్రైవర్. "తీసుకోంఅన్నారండి."

"ఎందుకుట?" బాధని అణుచుకున్నాక అడిగాడు శివకుమార్.

"ఏవేవో చెప్తారండి. కాని అసలు సంగతేటంటే ఆళ్ళకి బయ్యం. ఇదేదో పోలీసులు దొంగ కేసులు పెట్టాలని పన్నిన మాయ అని. వెర్రోళ్ళు. కాదురా అని నేనెంత చెప్పినా వినుకోలేదు."

"నిజమే. వెర్రోళ్ళు. వాళ్ళ విలువ వాళ్ళకి తెలీదు. పద. పోదాం" కారు చీకట్లలో ఈదుకుంటూపోయింది. దాని దీపాలు ఊరంతకీ చాలవుగా. ★